UASB Library
Newspaper Clippings
Thursday 27-01-2022 Pg .1
Jai Kisan

పరిశోధనలతో రైతన్నకు భరోసా

ఈనాడు డిజిటల్‌తో పద్మశ్రీ సుబ్బణ్ణ అయ్యప్పన్



ఆచార్య సుబ్బణ్ణ అయ్యప్పన్

ఈనాడు డిజిటల్, బెంగళూరు : వ్యవసాయ రంగంలో చేపట్టే పరిశోధనలు రైతుల జీవితాలకు భరోసా ఇవ్వాలి. నవ్యాలోచనల్లో రైతును భాగస్వామిని చేయాలని వ్యవసాయ విజ్ఞాన రంగంలో నిష్ణాతులు, తాజాగా కేంద్ర సర్కారు ప్రకటించిన పద్మశ్రీ పురస్కార గ్రహీతల్లో ఒకరైన ఆచార్య సుబ్బణ్ణ అయ్యప్పన్ పిలుపునిచ్చారు. భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్), వ్యవసాయ పరిశోధన, విద్యా శాఖ(డేర్) చైర్మన్‌గా విశిష్ట సేవలందించిన ఆచార్య అయ్యప్పన్ ప్రస్తుతం కేంద్రీయ వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఇంపాల్) కులపతిగా పని చేస్తున్నారు. ఈ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా వ్యవసాయ రంగంలోని పరిశోధనలు, సాంకేతిక, రైతు ఆదాయం, వ్యవసాయ విద్యపై యువత ఆసక్తి వంటి అంశాలపై 'ఈనాడు డిజిటల్' ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయన ముఖాముఖిలోని విశేషాలివిగో..

ప్రశ్న : వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం 40 ఏళ్ల పాటు శ్రమించిన మీకు పద్మశ్రీ వరించటం ఎలా అనిపిస్తోంది?

జవాబు : పురస్కారాలు, పదోన్నతుల ఆలోచన లేకుండా పని చేస్తున్నాం. వివిధ సంస్థల అధిపతిగా తాను వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించి పరిష్కరించగలిగాను. పురస్కారాలందుకోవటం జీవితంలో ఓ మజిలీ. వీటితో బాధ్యత మరింత పెరుగుతుంది.

ప్రశ్న : ఐసీఏఆర్, డీఏఆర్ఈ, కేఏఎస్‌ఏ చైర్మన్‌గా పని చేశారు. ఈ పదవుల్లో ఉంటూ వ్యవసాయ రంగంలో మీరు గుర్తించిన సమస్యలేమిటి?

జవాబు : సమస్యలకు అంతు ఉండదు. వాతావరణ పరిస్థితులు, మార్కెట్, రవాణా వ్యవస్థల్లో మార్పులు వచ్చే కొద్దీ సమస్యల రూపు మారుతుంటుంది. వాటికి ఎప్పటికప్పుడు పరిష్కారాలు వెతుకుతూ, వాటిని సరైన వేళ రైతులకు అందించటంలోనే ఓ శాస్త్రవేత్త లేదా సంస్థ ధ్యేయం పూర్తవుతుంది. ఓ పరిశోధన లేదా అధ్యయనం చర్చించే అంశంగా మాత్రమే ఉండకుండా ఆది జీవన శైలిలో భాగమవ్వాలి.

ప్రశ్న : భారతీయ వ్యవసాయ రంగంలో పరిశోధనలెలా ఉన్నాయి?

జవాబు : భారతదేశం విభిన్న భౌగోళిక పరిస్థితులకు నెలవు. రాష్ట్రాల మధ్యనే కాదు జిల్లాలు, జిల్లాల్లోని ప్రాంతాల మధ్య భౌగోళిక వైరుధ్యం ఉంటుంది. కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు 200కుపైగా వైవిధ్య వ్యవసాయ వలయాలున్నాయి. ప్రతి వ్యవసాయ వలయానికి అవసరమైన పరిశోధనల ప్రక్రియ నిరంతరం కొనసాగాలి. ఆ దిశగా

మిగతా 6లో ▸

మరిన్ని కర్ణాటక వార్తలు 5, 6, 7 పేజీల్లో

ఈనాడు
గురువారం జనవరి 27, 2022

For more information visit
University Library Website
Web - uasbagrilibindia.org
E-mail- librarian@uasbangalore.edu.in

మురిసిన కృషివిజ్ఞాన కేంద్రం!



బెంగళూరులోని గాంధీ కృషి విజ్ఞానకేంద్రం ఆవరణ

ఈనాడు డిజిటల్, బెంగళూరు : కేంద్ర సర్కారు మంగళవారం ప్రకటించిన పద్మ పురస్కారాల్లో బెంగళూరులోని వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయ అనుబంధ గాంధీ కృషి విజ్ఞాన కేంద్రం (జీకేవీకే) పూర్వ విద్యార్థులే కావడంతో ఆ ప్రాంగణంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. వీరిలో ఒకరు పద్మభూషణ్ గ్రహీత డాక్టర్ కృష్ణ ఎల్ల.. మరొకరు పద్మశ్రీ గ్రహీత ఆచార్య సుబ్బణ్ణ అయ్యప్పన్. సుబ్బణ్ణ అయ్యప్పన్ ఫిషరీస్‌లో బీఎస్‌సీ, ఎమ్మెస్సీ చేశారు. డాక్టర్ కృష్ణ ఎల్ల ఎమ్మెస్సీ (అగ్రికల్చర్) విద్య ఇదే ఆవరణలో పూర్తి చేశారు. ఒకే ఏడాది ఇద్దరు పూర్వ విద్యార్థులు భారతీయ అత్యున్నత పౌరపురస్కారాలు దక్కించుకోవటంపై బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. భారత్ బయోటెక్ అధినేతగా అంతర్జాతీయ ఖ్యాతి సాధించిన డాక్టర్ కృష్ణ ఎల్ల, కేంద్రీయ విశ్వవిద్యాలయం కులపతి సుబ్బణ్ణ అయ్యప్పన్ వ్యాపార, వ్యవసాయ పరిశోధనల్లో భావితరానికి మార్గదర్శకులని ఆ విశ్వవిద్యాలయం ప్రకటించింది.

విశ్వవిద్యాలయానికే గర్వకారణం



డాక్టర్ కృష్ణ ఎల్ల, ఆచార్య అయ్యప్పన్ వారివారి రంగాల్లో విశిష్ట సేవలు అందించారు. డాక్టర్ కృష్ణ ఎల్ల ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనాను నియంత్రించే టీకా తయారు చేసి భారతీయ పరిశోధన సామర్థ్యాన్ని జగతికి చాటారు. పూర్వ విద్యార్థిగా ఆయన జీకేవీకే విద్యార్థులకు ఇచ్చే సందేశాలు నిత్యం స్ఫూర్తి నింపుతుంటాయి. ఆచార్య అయ్యప్పన్ చిన్న, సన్నకారు రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా చేపట్టిన పరిశోధనలు భారతీయ వ్యవసాయ ఉత్పత్తుల స్థాయిని పెంచాయి. వీరిని పద్మ పురస్కారాలతో సత్కరించటం మా విశ్వవిద్యాలయానికి గర్వకారణం. వీరిద్దరి సాధనలు వ్యవసాయ విద్యపై యువత ఆసక్తిని మరింత పెంచుతాయి. త్వరలో విశ్వవిద్యాలయం తరపున వీరిద్దనీ ఘనంగా సత్కరిస్తాం. **-డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఉపకులపతి**

Rains sow hope for bumper rabi crop

Vishwa.Mohan@timesgroup.com

New Delhi: Backed by rains this month which helped ongoing sowing operation and served the standing crops well in most states, the overall acreage of rabi (winter sown) crops is all set to create a new record in what may eventually lead to bumper output of foodgrains for a second successive pandemic-hit year.

Though the acreage of wheat this season continues to be marginally less than its sown area in the corresponding period last year, the higher acreage of oilseeds and pulses may help in setting the new record. Acreage data of agriculture ministry as on last Friday showed the total sown area under rabi crop at 680 lakh hectares compared to 672 lakh hectares during corresponding period last year — an increase of over 1%. It, however, reported an increase of nearly 9% compared to normal sown area (625 lakh hectares) of rabi crops during corresponding period. The normal sown area is calculated as an average of last five years' acreage.

REUTERS



EYEING A RECORD OUTPUT

The high acreage this year indicates the possibility of higher output of foodgrains in the 2021-22 crop year compared to previous year's production. Although the acreage of wheat was around 4 lakh hectares less as on last Friday, pulses' sown areas showed an increase of over 1 lakh hectares and acreage of oilseeds showed an increase of over 18 lakh hectares (23%) compared to its sown areas during corresponding period in 2019-20.

"Substantial increase in acreage of oilseeds is attributed to farmers' choice in its favour which is influenced by higher hike in MSP of mustard and rapeseed. Higher sown area along with favourable weather conditions including a wet spell at appropriate time will help farmers in getting higher output in 2021-22," said an official in agriculture ministry.

The ministry has already estimated higher production of kharif (summer sown) crops, including record output of paddy in 2021-22, indicating how this along with high rabi crops' output will make the current year more productive than the previous one.

Total production of kharif crops in India is estimated at record 150 million tonnes (MT) which is over 12 MT higher than the average production of previous five years (2015-16 to 2019-20). As far as paddy is concerned, its output during 2021-22 is estimated at 107 MT which is over 9 MT higher than its average output of the past five years.

27-01-2022 Times of Ind Pg 07

27-01-2022 Pv Pg 07

'ರಾಗಿ ಖರೀದಿಗೆ ಮರುಚಾಲನೆ'

ಪ್ರಜಾವಾಣಿ ವಾರ್ತೆ

ಚಿತ್ರದುರ್ಗ: ಬೆಂಬಲ ಬೆಲೆ ಯೋಜನೆಯಡಿ ಸ್ಥಗಿತಗೊಂಡಿರುವ ರಾಗಿ ಖರೀದಿ ಪ್ರಕ್ರಿಯೆಗೆ ಮರುಚಾಲನೆ ನೀಡಲು ಚರ್ಚಿಸಲಾಗಿದೆ. ಎರಡು ದಿನಗಳಲ್ಲಿ ಸರ್ಕಾರ ಆದೇಶ ಹೊರಡಿಸಲಿದೆ ಎಂದು ಕೃಷಿ ಸಚಿವ ಬಿ.ಸಿ. ಪಾಟೀಲ ತಿಳಿಸಿದರು.



ಬಿ.ಸಿ.ಪಾಟೀಲ

ಬುಧವಾರ ಸುದ್ದಿಗಾರರೊಂದಿಗೆ ಮಾತನಾಡಿದ ಅವರು, 'ರಾಗಿ ಖರೀದಿಗೆ ಕೇಂದ್ರ ಸರ್ಕಾರ ಮಿತಿ ವಿಧಿಸಿದ್ದರಿಂದ ನೋಂದಣಿ ಪ್ರಕ್ರಿಯೆ ಸ್ಥಗಿತಗೊಳಿಸಲಾಗಿತ್ತು. ಇದರಿಂದ ರೈತರಿಗೆ ತೊಂದರೆ ಉಂಟಾಗಲಿದೆ ಎಂಬುದು ಸರ್ಕಾರಕ್ಕೆ ಮನವರಿಕೆಯಾಗಿದೆ. ಈ ಬಗ್ಗೆ ಸಹಕಾರ ಸಚಿವ ಎಸ್.ಟಿ. ಸೋಮಶೇಖರ ಹಾಗೂ ಮುಖ್ಯಮಂತ್ರಿ ಬಸವರಾಜ ಬೊಮ್ಮಾಯಿ ಅವರೊಂದಿಗೆ ಚರ್ಚೆ ನಡೆಸಲಾಗಿದೆ' ಎಂದು ಪ್ರಶ್ನೆಯೊಂದಕ್ಕೆ ಪ್ರತಿಕ್ರಿಯೆ ನೀಡಿದರು.